



సిరిసిల్ల: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నర్సింగరావుకు స్వీటు తినిపిస్తున్న కార్యకర్తలు, జిల్లా కేంద్రంలో పటాకులు కాల్చుతున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, నాయకులు



ఇల్లంతకుంట: మండల కేంద్రంలో హర్షం వ్యక్తం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు

# మ్యానిఫెస్టో.. ఆనందహేల

- బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికపై హర్షాతిరేకాలు • ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సంబురాలు
- ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు
- మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని దీవెనలు

అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించిన టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, అందరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేశారు. అందులో అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూర్చారు. ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రైతుబీమా తరహాలో బీపీఎల్ కుటుంబాలకు 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా' పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఆసరా పింఛన్లను ₹3,016కు పెంచుతామని, దశలవారీగా ₹5 వేలు చేస్తామని, దివ్యాంగులకు ₹5వేలు, దశలవారీగా ₹6వేలు పెంచుతామని ప్రకటించారు. రైతుబంధు ఎకరాకు ₹12 వేలు ఇస్తామని, దశలవారీగా ₹16 వేలకు పెంచుతామని చెప్పారు. ఇంకా సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు ₹3 వేల భృతి, అర్హులకు ₹400కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచుతామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదల కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేయడంతో సకల జనులు హర్షం వ్యక్తం చేశారు. మేనిఫెస్టో జనం మెచ్చేలా ఉన్నదని, మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు చేసుకున్నారు. వేములవాడ, సిరిసిల్లలో పటాకులు కాల్చారు. స్వీట్లు పంచి పెట్టారు. కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు.

-రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)



గంభీరావుపేట: మండల కేంద్రంలో పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, నాయకులు



వేములవాడ: పట్టణంలోని తెలంగాణచౌక్‌లో జై కేసీఆర్ అంటూ నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రామన్నకే మద్దతు

- రోజురోజుకూ పెరుగుతున్న ఏకగ్రీవ తీర్మానాలు
- నామినేషన్ల ఖర్చు కోసం ₹10,116 అందించిన వడ్డెర సంఘం నాయకులు

సిరిసిల్ల రూరల్/సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 15: అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కేటీఆర్‌కు రోజురోజుకూ మద్దతు పెరుగుతున్నది. కుల సంఘాలు, వాణిజ్య, వ్యాపారాలు, వస్త్ర పరిశ్రమల నుంచి సంపూర్ణ మద్దతు వస్తున్నది. అభివృద్ధి ప్రదాతను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. ఈ క్రమంలో తంగళ్లపల్లి మండల కేంద్రంలో వడ్డెర సంఘం నాయకులు నామినేషన్ ఖర్చుల కోసం ₹10,116 బీఆర్ఎస్ నాయకులకు అందించి అమాత్యుడిపై అభిమానం చాటుకున్నారు.

### ఏకగ్రీవ తీర్మానం చేసిన మ్యాక్స్ సంఘాలు

జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి కళ్యాణ మండపంలో పవర్‌లూం మ్యాక్స్ సంఘాల సభ్యులు సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో రామన్నను లక్షకు పైగా మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీ తీర్మానం చేశారు.

### పద్మశాలీల సంపూర్ణ మద్దతు

వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడిన మంత్రి కేటీఆర్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గాజుల బాలయ్య, పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్ సిరిసిల్లలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వెల్లడించారు. జిల్లా ప్రదాత కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో గడ్డం విఠల్, రిక్కుమల్లె సంపత్, వీరబత్తిని కమలాకర్, వెంగల కృష్ణహరి, వెంగల రవీందర్ పాల్గొన్నారు.



సిరిసిల్ల రూరల్ : టెక్స్‌టైల్ పార్క్‌లో సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్

### తంగళ్లపల్లిలో వడ్డెర సంఘం ..

తంగళ్లపల్లి మండల వడ్డెర సంఘం నాయకులు స్థానిక ఇంపిరియల్ గార్డెన్‌లో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు మంత్రి కేటీఆర్‌కే.. అంటూ ప్రకటించారు. మా ఓటు రామన్నకే.. అంటూ ప్రమాణం చేశారు. అనంతరం మంత్రి కేటీఆర్‌కు నామినేషన్ల ఖర్చు కోసం ₹10,116 బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్‌కు అందజేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు ఆలకుంట దుర్గయ్య, ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచ్ అంకారపు అనిత, ఎంపీటీసీ కోడి అంతయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సద్ద రోజా,కోడం సంధ్యారాణి, అంకారపు రవీందర్, పడిగెల రాజు, కందుకూరి రామాగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, నేరెళ్ల అనిల్‌గౌడ్, వడ్డెర సంఘ నాయకులు దారంగుల రాజు, శివరాత్రి ఐల్లయ్య, ప్రవీణ్, సల్లంగుల బాలకృష్ణ, పసుల బాలకృష్ణ, గోగు రమేశ్, పల్లెపు లక్ష్మణ్, గోపాల్, దారంగుల కుమార్, రాజు, శ్రీను, సూర దేవయ్య, చిన్నదేవయ్య, నాంపల్లి, చింతలతాడెం రాజు, రమేశ్, వెంకటేశ్, యాదగిరి, వెంకటి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

### మద్దతు తెలిపిన టెక్స్‌టైల్ పార్క్ యజమానులు

సిరిసిల్లలోని టెక్స్‌టైల్ పార్క్ క్లాత్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ సభ్యులు తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్‌లో అధ్యక్షుడు అన్నల్‌దాస్ అనిల్‌కుమార్ అధ్యక్షతన సమావేశమయ్యారు. మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశా రు. మంత్రి కేటీఆర్ భారీ మెజార్టీతో గెలుపొందేలా కృషి చేస్తామన్నారు. ఇక్కడ యెల్లె లక్ష్మీనారాయణ, కల్యాడపు సుభాష్, గాజుల రాజేశం, వాసం శ్రీనివాస్, బొద్దుల సుదర్శన్, దుబాల మొండయ్య, యేముల శ్రీనివాస్ ,యాజమానులు, సభ్యులు ఉన్నారు.

### అభివృద్ధి ప్రదాత వెంటే మేమంతా..

సిరిసిల్లలోని పద్మశాలీ కల్యాణ మండపంలో పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్ ఆధ్వర్యంలో నాయకులు సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్‌కు పద్మశాలీ యువజన సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి గెంట్యాల శ్రీనివాస్, ఒగ్గు వేణు, కోడం శ్రీనివాస్, పత్తిపాక రఘు, తదితరులు ఉన్నారు.



సిరిసిల్ల టౌన్: సమావేశంలో మాట్లాడుతున్న మ్యాక్స్ సంఘాల అధ్యక్షుడు వెల్దండి శంకర్






సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య, పద్మశాలీ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్